# ప్రతి ఇంటికీ మరుగుదొడ్డి ఉండాలి

ఆమనగల్లు, నవంబర్ 19: హమారా శౌచాలయ్-హమారా సమ్మాన్ ప్రచారాన్ని ప్రపంచ మరుగుదొడ్డి దినోత్సవం నవంబర్ 19 నుంచి ప్రారంభించి మానవ హక్కుల దినోత్సవం డిసెంబర్ 10 వ తేదీ వరకు అన్ని గ్రామపంచాయతీల్లో నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో కుసుమ మాధురి తెలిపారు. మండల పరిషత్ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన కార్యాక్రమంలో ఎంపీడీవో మాట్లాడుతూ స్వచ్ఛ భారత్ మిషన్ కింద ప్రతి ఒక్కరూ మరుగుదొడ్లు నిర్మించేలా అవగాహన కల్పించనున్నట్లు ఆమె తెలిపారు. బహిరంగ మలవిసర్జన సామాజిక దురాచారమని, మరుగుదొడ్ల వినియోగం ఆత్మగౌరవాన్ని పెంపొందిస్తుందని ఆమె తెలిపారు. అనంతరం స్వచ్ఛ సిబ్బందిని ఎంపీడీవో ఘనంగా సత్కరించారు. తదనంతరం మండల పరిషత్ ఆవరణలో అంతర్జాతీయ పురుషుల దినోత్సవం సందర్భంగా కేక్ కట్ చేశారు.

**మరుగుదొడ్డి తప్పనిసరి**

యాచారం : ప్రతి ఇంటికీ మరుగుదొడ్డి తప్పనిసరిగా నిర్మించుకోవాలని ఎంపీడీవో నరేందర్‌రెడ్డి అన్నారు. మండలంలోని నజ్దిక్‌సింగారం గ్రామంలో ప్రపంచ మరుగుదొడ్డి దినోత్సవం సందర్భంగా హమారా శౌచాలయ్-హమారా సమ్మాన్ కార్యక్రమంలో భాగంగా మరుగుదొడ్ల ఉపయోగాలపై ప్రజలకు మంగళవారం అవగాహన కల్పించారు. మరుగుదొడ్డిలేని ఇండ్లను గుర్తించి నూతన నిర్మాణాలకు ప్రోత్సహించారు. స్థలాలను గుర్తించి నిర్మాణానికి ముగ్గుపోశారు. ఈ సందర్భంగా నరేందర్‌రెడ్డి మాట్లాడుతూ.. మండలంలోని అన్ని గ్రామాల్లో ప్రతి ఇంటికీ మరుగుదొడ్డి తప్పనిసరిగా ఉండాలన్నారు. దీనికోసం ఈజీఎస్ ఆధ్వర్యంలో మరుగుదొడ్ల నిర్మాణం చేపట్టుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఈజీఎస్ ఏపీఏ లింగయ్య, ఈసీ శివశంకర్‌రెడ్డి తదితరులున్నారు.



యాచారం: నజ్దిక్‌సింగారంలో మరుగుదొడ్ల నిర్మాణ పనులను పరిశీలిస్తున్న ఎంపీడీవో నరేందర్‌రెడ్డి



ఆమనగల్లు : అంతర్జాతీయ పురుషుల దినోత్సవం సందర్భంగా కేక్ కట్ చేస్తున్న దృశ్యం, పాల్గొన్న ఎంపీడీవో మాధురి




తుర్కయాంజల్ : మాడల్ బయో టాయిలెట్‌ను ప్రారంభించిన చైర్‌పర్సన్ మల్‌రెడ్డి అనురాధ

**బయో టాయిలెట్లను వినియోగించాలి**

తుర్కయాంజాల్ : బహిరంగ మల, మూత్ర విసర్జన చేయకుండా టాయిలెట్స్‌ను వినియోగించాలని తుర్కయాంజాల్ మున్సిపాలిటీ చైర్‌పర్సన్ మల్‌రెడ్డి అనురాధ అన్నారు. మంగళవారం వరల్డ్ టాయిలెట్ డే సందర్భంగా మున్సిపాలిటీ పరిధి మునగనూర్ వార్డు కార్యాలయంలో మాడల్ బయో టాయిలెట్‌ను మున్సిపల్ కమిషనర్ అమరేందర్‌రెడ్డితో కలిసి చైర్‌పర్సన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజలు బహిరంగ మల, మూత్ర విసర్జన చేయకుండా మాడల్ బయో టాయిలెట్‌ను వినియోగించాలని సూచించారు. కార్యక్రమంలో కౌన్సిలర్ స్వాతి, కో ఆప్షన్ సభ్యులు సువర్ణ, గడ్డి అన్నారం వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ అంజయ్య పాల్గొన్నారు.



కౌన్సిలర్ రాధను పరామర్శిస్తున్న ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి

## బాధిత కుటుంబానికి న్యాయం చేయాలి

చేవెళ్ల రూరల్, నవంబర్ 19 : కంకర్‌పల్లి మున్సిపల్ కౌన్సిలర్ రాధా బాలకృష్ణ ఇంట్లో ఆదివారం రాత్రి జరిగిన చోరీ ఘటనపై ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి ఆరా తీశారు. విషయం తెలుసుకున్న ఆమె మంగళవారం బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. తమ కూతురు పెళ్లి కుదరడంతో ఇటీవల బంగారం, వెండి ఆభరణాలు కొని ఇంట్లో పెట్టామని కౌన్సిలర్ రాధ సబితారెడ్డికి వివరించారు. ఆదివారం రాత్రి మెహందీ ఫంక్షన్ నిర్వహించిన అనంతరం 11 గంటల సమయంలో నగలు పెట్టుకునేందుకు బీరువా తెరువగా.. అందులో ఉన్న 2 కిలోల బంగారం, 80 తులాల వెండి, రూ.2.5 లక్షలు కనిపించలేదని వాపోయారు. ఈ విషయమై సబితాఇంద్రారెడ్డి డీసీపీ శ్రీనివాస్‌తో ఫోన్లో మాట్లాడారు. చోరీ ఘటనలో బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని కోరారు.

## పెండింగ్ ఫీజు రీయింబర్స్‌మెంట్ విడుదల చేయాలి

మాడ్గుల, నవంబర్19: కాంగ్రెస్ ప్రభుత్వానికి విద్యావ్యవస్థపై చిత్తశుద్ధి ఉంటే పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్స్ నిధులను వెంటనే విడుదల చేయాలని మాడ్గుల మండల ఏబీవీపీ విద్యార్థి నాయకుడు దండు కార్తీక్‌గౌడ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం మండలంలోని విద్యార్థులతో కలిసి వారు మాట్లాడుతూ విద్యార్థుల ఉపకార వేతనాలు రూ.7500 కోట్లలు పెండింగ్‌లో ఉన్నాయన్నారు. విద్యార్థుల సమస్యలను దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వం న్యాయం చేయాలన్నారు. కార్యక్రమంలోని శివ, అభిరామ్ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్టీసీ కార్మిక సంఘాలపై ఆంక్షలు ఎత్తివేయాలి

ఆమనగల్లు, నవంబర్ 19: ఆర్టీసీ కార్మిక సంఘాలపై ఆంక్షలు ఎత్తివేయాలని సీఐటీయూ ఆమనగల్లు ఏరియా కన్వీనర్ పెంటయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సీఐటీయూ ఆధ్వర్యంలో ఆర్టీసీ కార్మికులు ఎదుర్కొంటున్న పలు డిమాండ్ల పరిష్కారానికి నేడు రాష్ట్ర వ్యాప్తంగా ఆర్టీసీ డిపోల వద్ద ధర్నా కార్యక్రమాలు చేపట్టాలని సీఐటీయూ పిలుపునిచ్చింది. కార్యక్రమంలో భాగంగా ఆమనగల్లు సీఐటీయూ ఆధ్వర్యంలో ఆర్టీసీ బస్టాండ్‌లో కార్మికులతో కలిసి నిరసన తెలిపారు. అనంతరం సీఐటీయూ ఏరియా కన్వీనర్ పెంటయ్య మాట్లాడుతూ ప్రభుత్వం తక్షణమే ఆర్టీసీ గుర్తింపు సంఘాల ఎన్నికలు నిర్వహించాలని ఆయన పేర్కొన్నారు. పీఎఫ్, ఎస్ఆర్‌బీఎస్, ఎస్‌బీటీ ట్రస్టులకు కార్మిక సంఘాల భాగస్వామ్యంతో బోర్డు ఆఫ్ ట్రస్టీని ఏర్పాటు చేయాలన్నారు. కార్మికులపై వేధింపులు ఆపాలని, బస్‌ల సంఖ్య పెంచాలని ఆయన సర్కార్‌ను డిమాండ్ చేశారు. కార్యక్రమంలో లక్ష్మణ్‌నాయక్, షకీల్ తదితరులు పాల్గొన్నారు.




ఆర్టీసీ కార్మికులతో కలిసి నిరసన తెలుపుతున్న సీఐటీయూ నేతలు

## ఝాన్సీ లక్ష్మీబాయిని ఆదర్శంగా తీసుకోవాలి

షాబాద్, నవంబర్ 19: ఝాన్సీ లక్ష్మీబాయిని అందరూ ఆదర్శంగా తీసుకోవాలని ఏబీవీపీ శంషాబాద్ విభాగ్ కన్వీనర్ సూర్యప్రకాశ్ అన్నారు. ఏబీవీపీ షాబాద్ శాఖ ఆధ్వర్యంలో మంగళవారం షాబాద్ మండల కేంద్రంలో ఝాన్సీలక్ష్మీబాయి జయంతి సందర్భంగా ర్యాలీ నిర్వహించారు. అనంతరం పీఆర్ఆర్ స్టేడియంలో ఝాన్సీలక్ష్మీబాయికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఏబీవీపీ నగర అధ్యక్షుడు యాదయ్య, నగర కార్యదర్శి పద్మశ్రీ, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శ్రీకాంత్, కిరణ్, మధు, భవదీప్, ప్రేమ్‌కుమార్, సాయి, విష్ణు, ఆయా పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు.




షాబాద్‌లో విద్యార్థులతో కలిసి ర్యాలీ నిర్వహిస్తున్న ఏబీవీపీ నాయకులు



చేవెళ్లటౌన్: సమావేశంలో మాట్లాడుతున్న ఏబీవీపీ నాయకులు

**నేటి సమాజానికి ఝాన్సీలక్ష్మీబాయి ఆదర్శం**

చేవెళ్లటౌన్ : నేటి సమాజానికి ఝాన్సిలక్ష్మీబాయి ఆదర్శమని శంషాబాద్ విభాగ్ కన్వీనర్ సూర్యప్రకాశ్, చేవెళ్ల నగర కార్యదర్శి మహిపాల్ తెలిపారు. మంగళవారం చేవెళ్ల మండల కేంద్రంలోని తెలంగాణ మాడల్ స్కూల్‌లో అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ (ఏబీవీపీ) ఆ శాఖ ఆధ్వర్యంలో ఝాన్సీలక్ష్మీబాయి జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ.. ప్రతి ఇంటికీ ఆదర్శం మహిళలేనన్నారు. నేటి విద్యార్థులకు ఆమె జీవిత చరిత్ర తెలుసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. కార్యక్రమంలో ఏబీవీపీ నాయకులు అనిల్, ప్రేమ్, సిద్ధు, హరికృష్ణ, ఆకాశ్, రామకృష్ణ, శాలిని, పావని, వైష్ణవి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## నాణ్యమైన ఉచిత విద్యను అందించాలి

ఆమనగల్లు, నవంబర్ 19: రాష్ట్రంలో కేజీ నుంచి పీజీ వరకు నాణ్యమైన ఉచిత విద్యను అందించాలని డీఎస్పీ రంగారెడ్డి జిల్లా కో-కన్వీనర్, కల్వకుర్తి నియోజకవర్గ ఇన్‌చార్జి వంకేశ్వరం రమేశ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆమనగల్లు మండల కేంద్రంలో మంగళవారం ఏర్పాటు చేసిన డీఎస్పీ కార్యకర్తల సమావేశంలో డీఎస్పీ రంగారెడ్డి జిల్లా కో-కన్వీనర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో 90 శాతం పైగా పేద, మధ్యతరగతి వర్గాలైన బీసీ, ఎస్సీ, ఎస్టీ, ఈబీసీ వర్గాల ప్రజలు ఉన్నారని, ప్రభుత్వం పేద వర్గాలపై దృష్టి సాధించి ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించాలని ఆయన పేర్కొన్నారు. అనంతరం పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని తహసీల్దార్ లలితకు స్థానిక డీఎస్పీ నాయకులతో కలిసి జిల్లా కో-కన్వీనర్ వినతిపత్రాన్ని అందజేశారు. వీరి వెంట డీఎస్పీ మండల నాయకులు ప్రవీణ్, యాదగిరి, హరీ, మహేశ్ ఉన్నారు.



తహసీల్దార్ లలితకు వినతిపత్రాన్ని అందజేస్తున్న డీఎస్పీ రంగారెడ్డి జిల్లా కో-కన్వీనర్ రమేశ్, నాయకులు

## నాణ్యతతో పనులు చేపట్టాలి



రోడ్డు పనులను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే కాలె యాదయ్య

చేవెళ్లటౌన్, నవంబర్ 19: చేవెళ్ల మండల కేంద్రంలో కొనసాగుతున్న బీజాపూర్ జాతీయ రహదారి విస్తరణ పనులను ఎమ్మెల్యే కాలె యాదయ్య, స్థానిక నాయకులతో కలిసి మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఎన్నో ఏండ్లుగా అప్ప జంక్షన్ నుంచి మన్నెగూడ వరకు సింగిల్ రోడ్డు ఉండటం వల్ల ప్రయాణికులు ఇబ్బందులు పడ్డారని అన్నారు. నాలుగు లేన్ల రోడ్డు పనులు ప్రారంభం కావడంతో వాహనదారులకు ఇబ్బందులు తొలిగి పోతాయని తెలిపారు. ఈ జాతీయ రహదారి పనులను నాణ్యతగా, త్వరగా పూర్తి చేయాలని కాంట్రాక్టర్‌ను ఆదేశించారు. అదే విధంగా చేవెళ్ల మండల కేంద్రంలో బస్టాండ్ నుంచి గ్రామం వరకు కొనసాగుతున్న సీసీ రోడ్డు పనులను ఎమ్మెల్యే కాలె యాదయ్య పరిశీలించారు. నాణ్యతతో పనులు చేసి సీసీ రోడ్డు పనులను పూర్తి చేయాలని కాంట్రాక్టర్‌ను ఆదేశించారు. కార్యక్రమంలో చేవెళ్ల మండల పార్టీ అధ్యక్షుడు వీరేందర్‌రెడ్డి, చేవెళ్ల పీఏసీఎస్ చైర్మన్ దేవర వెంకట్‌రెడ్డి, మాజీ సర్పంచ్‌లు బండారి శైలజ, మధుసూదన్‌గుప్తా, చేవెళ్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ రాములు, డైరెక్టర్ నరేందర్, సత్యనారాయణ, మాజీ ఉప సర్పంచ్ యాదయ్య, పీసీసీ సంయుక్త కార్యదర్శి శ్రీనివాస్‌గౌడ్, మల్కాపూర్ గ్రామ కమిటీ అధ్యక్షుడు గోపాల్‌రెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

## మైసమ్మతల్లి ఆలయంలో పూజలు

**కొనసాగుతున్న అమ్మవారి జాతర**



కడ్తాల్, నవంబర్ 19: మండల పరిధిలోని మైసిగండి గ్రామంలో కొలువుదీరిన మైసమ్మతల్లి జాతర కొనసాగుతున్నది. మంగళవారం ఐదో రోజు ఆలయంలో శతచండీ హోమం, అమ్మవారికి అర్చనలు, హారతులు, తదితర పూజా కార్యక్రమాలు చేశారు. అమ్మవారిని భక్తులు అధిక సంఖ్యలో దర్శించుకొని మొక్కులు చెల్లించుకున్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ జ్యోతి, ఆలయ ఈవో స్నేహలత, ఆలయ చైర్మన్ శిరోలీపంతూనాయక్, ఆలయ నిర్వాహకులు భాస్కర్‌నాయక్, అరుణ్‌కుమార్, టీపీసీసీ సభ్యుడు శ్రీనివాస్‌గౌడ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు నర్సింహ, ఆలయ అర్చక సిబ్బంది యాదగిరి, కృష్ణ, రాములు, చంద్రయ్య, వెంకటేశ్, శ్రీనివాస్, విజయ్, మహేశ్, రామకృష్ణ, బీబీచారి పాల్గొన్నారు.

## ఉచిత వైద్యశిబిరానికి విశేష స్పందన




షాబాద్ మండలం తిమ్మారెడ్డిగూడలో వైద్యశిబిరంలో ప్రజలకు పరీక్షలు నిర్వహిస్తున్న డాక్టర్లు

షాబాద్, నవంబర్ 19: గ్రామీణ ప్రాంతాల్లోని పేద ప్రజలు ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని వెల్‌స్పన్ ఫౌండేషన్ ప్రాజెక్టు మేనేజర్ భద్రయ్య అన్నారు. మంగళవారం షాబాద్ మండల పరిధిలోని తిమ్మారెడ్డిగూడ గ్రామంలో వెల్‌స్పన్ ఫౌండేషన్, ఏబీవీ దవాఖాన సంయుక్త ఆధ్వర్యంలో ఉచిత వైద్యశిబిరం ఏర్పాటు చేశారు. ఈ శిబిరంలో సుమారు 120 మందికి వైద్యపరీక్షలు చేసి ఉచితంగా మందులు అందజేశారు. కార్యక్రమంలో సిబ్బంది శిరీష, రమేశ్, దవాఖాన వైద్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

**సమాజ సేవే లక్ష్యం**



ఆమనగల్లు : కంటి వైద్య శిబిరానికి హాజరైన ప్రజలు

ఆమనగల్లు : సమాజసేవలో పాలు పంచుకోవడమే ఐక్యతా ఫౌండేషన్ లక్ష్యమని ఫౌండేషన్ ఎగ్జిక్యూటివ్ సభ్యుడు సుంకిరెడ్డి వరప్రసాద్ రెడ్డి అన్నారు. పట్టణంలోని ఓ ఫంక్షన్ హాల్‌లో ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘువేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఈ వైద్య శిబిరం ఈ నెల 27 వరకు ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 1 గంటల వరకు కొనసాగుతుందని తెలిపారు. కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు శ్రీరాములు, నరేందర్‌గౌడ్, శ్రీనివాస్‌రెడ్డి, చంద్రశేఖర్, మల్లయ్య, మల్లేశ్‌నాయక్, రమేశ్‌గౌడ్, కొండల్ యాదవ్, రమేశ్‌నాయక్, కొండల్‌రెడ్డి, రఘు, యాదయ్య, శేఖర్, శ్రీపతి, రవియాదవ్, అభినవ్, శ్రీను, మహేశ్, మల్లేశ్‌నాయక్, కల్యాణ్, భాస్కర్ పాల్గొన్నారు.

## సీసీ రోడ్డు పనులు ప్రారంభం



ఆదిబట్ల, నవంబర్ 19: మున్సిపాలిటీలోని అన్ని వార్డుల్లో అభివృద్ధి పనులకు ప్రాధాన్యం ఇస్తున్నట్లు మున్సిపల్ చైర్మన్ మర్రి నిరంజన్‌రెడ్డి అన్నారు. మున్సిపాలిటీ పరిధి వ వార్డులో రూ.25 లక్షలతో చేపడుతున్న సీసీ రోడ్డు పనులకు మంగళవారం ఆయన శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్ నీళ్ల దాస్‌గౌడ్, శ్రీకాంత్, యాదయ్య, రవీందర్, బాలరాజ్, గణేశ్, రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

## నిత్యాన్నదానం ప్రారంభం

షాద్‌నగర్‌టౌన్, నవంబర్ 19: పట్టణంలోని శ్రీ శివమారుతిగీతా అయ్యప్ప మందిరం ఆవరణలో అయ్యప్ప మాలదీక్షా పరులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించినట్లు ఆలయ అధ్యక్షుడు లష్కర్ ఆంజనేయులు, కార్యదర్శి రెటికల్ నందీశ్వర్, కోశాధికారి దాస కృష్ణయ్య తెలిపారు. మంగళవారం పట్టణానికి చెందిన పులిమామిడి భావికగంగాధర్‌గౌడ్, ఎలకుర్తి వీరేశం దంపతుల సహకారంతో ఏర్పాటు చేసిన ఈ అన్నదాన కార్యక్రమాన్ని గిరీషన్‌నాయర్ గురుస్వామి ప్రారంభించారు. ప్రతి రోజూ దాతల సహకారంతో కొనసాగుతుందని తెలిపారు. అంతకు ముందు అయ్యప్ప స్వాములు పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు. కార్యక్రమంలో కమిటీ గౌరవ అధ్యక్షుడు బసప్ప, భక్తులు, స్థానికులు రఘు, మురళి, కోటిలింగం, ఆర్ఎన్‌రాజు, రాజవరప్రసాద్, వీరేశం, జైహింద్‌రెడ్డి, శివకుమార్, వెంకటేశ్, మల్లేశ్, సురేశ్, హరి, రమేశ్, జంగయ్య పాల్గొన్నారు.

**రాజగోపుర నిర్మాణానికి విరాళం**

పట్టణంలోని శ్రీ శివమారుతిగీతా అయ్యప్ప మందిరం రాజగోపుర నిర్మాణానికి స్థానికులు ఆకుల శ్రీనివాస్‌అరుణ దంపతులు తమ కుమారుడు రాఘవేందర్ జ్ఞాపకార్థం రూ. 13లక్షల విరాళం ప్రకటించినట్లు ఆలయ కమిటీ అధ్యక్షుడు లష్కర్ ఆంజనేయులు, కార్యదర్శి రెటికల్ నందీశ్వర్, కోశాధికారి దాస కృష్ణయ్య మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.

## బస్సు సౌకర్యం కల్పించాలి

యాచారం, నవంబర్19: మండలంలోని చింతపట్ల గ్రామానికి బస్సు సౌకర్యం కల్పించాలని కోరుతూ గ్రామానికి చెందిన సీపీఎం మండల కార్యవర్గ సభ్యుడు ఆలంపల్లి జంగయ్య ఆధ్వర్యంలో మంగళవారం ఇబ్రహీంపట్నం డిపో మేనేజర్‌కు వినతిపత్రం అందజేశారు. గ్రామానికి సకాలంలో బస్సు సౌకర్యం లేక గ్రామస్తులు నిత్యం ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు తెలిపారు. ఉదయం 8, రాత్రి 8గంటలకు బస్సు సౌకర్యాన్ని కల్పించాలని కోరారు. వినతి పత్రం అందజేసిన వారిలో సీపీఎం నాయకులు జంగయ్య, గిరి, సత్యం, నర్సింహ, ప్రభాకర్, గణేశ్, శ్రీనివాస్ ఉన్నారు.



డీఎంకు వినతిపత్రాన్ని అందజేస్తున్న సీపీఎం నాయకులు

## భక్తి భావాన్ని పెంపొందించుకోవాలి



షాబాద్, నవంబర్ 19: ప్రతి ఒక్కరూ భక్తి భావాన్ని పెంపొందించుకోవాలని కురుమ సంఘం జిల్లా సహాయ కార్యదర్శి యాదయ్య అన్నారు. షాబాద్ మండలంలోని హైతాబాద్ గ్రామంలో మల్లన్న, బీరప్ప జాతరలో భాగంగా చివరి రోజు మంగళవారం పూజలు చేశారు. అనంతరం మహిళలు బోనాల ఊరేగింపు చేపట్టారు. కార్యక్రమంలో గ్రామస్తులు, మహిళలు పాల్గొన్నారు.

## డ్రగ్స్‌కు బానిసలు కావొద్దు



కళాశాలలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూన్న ఎస్సై

చేవెళ్లటౌన్, నవంబర్ 19: విద్యార్థులు డ్రగ్స్‌కు బానిసలై తమ జీవితాలను నాశనం చేసుకోవద్దని చేవెళ్ల ఎస్సై శ్రీకాంత్‌రెడ్డి సూచించారు. మంగళవారం చేవెళ్ల మండల కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో విద్యార్థులకు యాంటి డ్రగ్స్‌పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యార్థులు మత్తులో పడి తమ విలువైన జీవితాలను నాశనం చేసుకోవద్దన్నారు. మాదక ద్రవ్యాల పైన ప్రతి ఒక్కరూ అవగాహన కలిగివుండాలన్నారు. యువత దేశానికి పట్టుకొమ్మలని వారు మంచి ఆలోచనలు కలిగి ఉండాలని విద్యార్థులకు వివరించారు. తమ పరిసర ప్రాంతాల్లో ఎవరైనా డ్రగ్స్ వినియోగిస్తున్నట్టు అనుమానం వచ్చినా, విక్రయించినా పోలీసులకు సమాచారం అందించాలని తెలిపారు. కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, కళాశాల అధ్యాపకులు రమేశ్‌బాబు, విద్యార్థులు పాల్గొన్నారు.

## కల్తీకల్లు అమ్మితే.. లైసెన్స్ రద్దు

**చేవెళ్ల ఎక్సైజ్ ఎస్సై ఖాజామైనుద్దీన్**



కల్లు దుకాణాన్ని తనిఖీ చేసి, శాంపిల్స్ సేకరిస్తున్న చేవెళ్ల ఎక్సైజ్ పోలీసులు

చేవెళ్లటౌన్, నవంబర్ 19: కల్తీకల్లు అమ్మకాలు జరిపితే గీత కార్మికుల లైసెన్స్ రద్దు చేస్తామని చేవెళ్ల ఎక్సైజ్ ఎస్సై ఖాజా మైనోద్దీన్ తెలిపారు. డిప్యూటీ కమిషనర్, డీపీఈవో శంషాబాద్ ఆదేశాల మేరకు మంగళవారం చేవెళ్ల ఎస్సైజ్ స్టేషన్ పరిధిలోని చేవెళ్లతో పాటు ఖానాపూర్, దామరగిద్ద, అంతారం, గొల్లపల్లి, ఇబ్రహీంపల్లి, కౌకుంట్ల తదితర గ్రామాల్లోని కల్లు దుకాణాలను ఆకస్మికంగా తనిఖీ చేసి కల్లు శాంపిళ్లను సేకరించి, ల్యాబ్‌కు పంపించారు. ఈ సందర్భంగా చేవెళ్ల ఎక్సైజ్ ఎస్సై మాట్లాడుతూ.. నిషేధిత మత్తు పదార్థాలను కల్లు తయారీలో వాడితే కల్లు దుకాణ యజమానులపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ తనిఖీలో చేవెళ్ల ఎస్సైజ్ పోలీస్ సిబ్బంది ఉన్నారు.

## పీడీ, పీఈటీల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా సాబేర్




యాచారం, నవంబర్19: తెలంగాణ పీడీ, పీఈటీల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా మండలంలోని చింతపట్ల గ్రామానికి చెందిన మహ్మద్ సాబేర్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..నిత్యం విద్యార్థులను ఉత్తమ క్రీడాకారులుగా తీర్చిదిద్దడంతోనే నాకు ఈ గుర్తింపు వచ్చిందన్నారు. తన వృత్తికి మరింతగా న్యాయం చేయడంతో పాటు విద్యార్థులను క్రీడారంగంలో తీర్చిదిద్దుతానని చెప్పారు.

## భారీ ర్యాలీ నిర్వహించండి

అబ్దుల్లాపూర్‌మెట్, నవంబర్ 19: అబ్దుల్లాపూర్‌మెట్ మండల పరిధిలోని జేఎన్ఎన్‌యూఆర్ఎం కాలనీ సీపీఐ శాఖ సమావేశం మండల కార్యవర్గ సభ్యుడు, శాఖ ఇన్‌చార్జి కేతరాజు నరసింహ ఆధ్వర్యంలో జరిగింది. పార్టీ మండల ప్రధాన కార్యదర్శి ముత్యాల యాదిరెడ్డి మాట్లాడుతూ.. పార్టీ వందేండ్ల ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మండలంలో భారీ ర్యాలీ నిర్వహించాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ప్రజా సంఘాలు, అనుబంధ సంఘాలు పాల్గొనాలని కోరారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు యాదగిరి, భిక్షపతి, శ్రీనివాస్, సాగర్, చందన, లక్ష్మి, పర్వతాలు పాల్గొన్నారు.

## నిత్యావసరాల పంపిణీ



పెద్దఅంబర్‌పేట, నవంబర్ 19: మున్సిపాలిటీ పరిధి పసుమాముల సంతోష్‌నగర్ లెప్రసీ కాలనీలో స్లాప్-టీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు ఎం రమేశ్ ఆధ్వర్యంలో 25 కుటుంబాలకు మంగళవారం సాయి భక్తులు నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు. మానవతా దృక్పథంతో తమవంతుగా సరుకులు పంపిణీ చేసినట్టు ఎల్బీనగర్‌కు చెందిన సాయి భక్తులు ఎం జనార్దన్‌రావు, సురేశ్‌చంద్ర, గీత తెలిపారు.

## ఆధ్యాత్మిక చింతనతో మానసిక ప్రశాంతత

షాద్‌నగర్‌టౌన్, నవంబర్ 19: ఆధ్యాత్మిక చింతనతో మానసిక ప్రశాంతత ఉంటుందని షాద్‌నగర్ మున్సిపల్ చైర్మన్ కొందూటి నరేందర్ అన్నారు. మంగళవారం పట్టణంలోని వినాయకగంజ్ గణపతి దేవాలయంలో సాయిమిత్ర యూత్ అసోసియేషన్ అధ్యక్షుడు మలగారి సత్యనారాయణ ఆధ్వర్యంలో ఆర్యవైశ్య మహాసభ జిల్లా అధ్యక్షుడ సురేశ్‌తో కలిసి పూజలు చేశారు.